నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
## నారాయణపేట

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | MAHABUBNAGAR | పేజీలు : 12
FRIDAY, OCTOBER 20, 2023 | NARAYANPET | PAGES


- నాగర్‌కర్నూల్ జిల్లాలో సిరులపంటలు
- 4 లక్షల ఎకరాల్లో కృష్ణమ్మ పరుగులు
- ఏడాదికి రెండు పంటల సాగు
- బీళ్లను మాగాణుల్లా మార్చిన ప్రాజెక్టు
- ఎండాకాలంలోనూ నిండుగా చెరువులు
- పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే మరో కోనసీమగా జిల్లా ..



జొన్నలబొగుడ రిజర్వాయర్ నుంచి గుడిపల్లి లిఫ్ట్ వైపు పరుగులు పెడుతున్న కృష్ణమ్మ

# వరప్రదాయిని..

సెంటర్ స్ప్రెడ్‌లో..

- రైతుల పాలిట కల్పతరువు ఎంజీకేఎల్‌ఐ

ఎంజీకేఎల్‌ఐ రైతుల పాలిట కల్ప తరువులా మారింది. శ్రీశైలం బ్యాక్ వాటర్ ఆధారంగా నిర్మించిన ఈ ప్రాజెక్టు సాగు నీటికి సమస్య లేకుండా చేసింది. ఎత్తిపోతల పరిధిలో ఎల్లూరు(కొల్లాపూర్), 2.14టీఎంసీలతో జొన్నలబొగుడ (కోడేరు), 0.96 టీఎంసీలతో గుడిపల్లి(నాగర్‌కర్నూల్) రిజర్వాయర్లతో పాటుగా కొల్లాపూర్ సమీపంలో 0.55 టీఎంసీల సామర్థ్యంతో సింగోటం శ్రీవారి సముద్రం రిజర్వాయర్‌గా మారింది. 4 లక్షలకుపైగా ఎకరాల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నది. బీడు భూముల్లో జలసిరులు సంతరించుకున్నాయి. ముళ్ల చెట్లు, కరువు ఛాయలతో కనిపించిన నాటి పల్లెలు ఇప్పుడు పచ్చని పంటలతో ధాన్యపు భాండాగారాలుగా మారిపోయాయి. సీఎం కేసీఆర్ తీసుకున్న పాలనాపరమైన నిర్ణయంతో జిల్లా ముఖ స్వరూపమే మారిపోయింది. ఇక పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే సాగునీరు పుష్కలమై నాగర్‌కర్నూల్ మరో కోనసీమగా మారనున్నది.

- నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)

వివరాలు 8లో..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# ప్రజాసంక్షేమం పట్టని కాంగ్రెస్

- రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్న రాహుల్‌గాంధీ
- సీఎం కుర్చీ కోసం కాంగ్రెస్ కుమ్ములాటలు
- దేశవ్యాప్తంగా బలంగా మారుతున్న 'గులాబీ' పార్టీ
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- బీఆర్‌ఎస్‌లో చేరిన 600 మంది ప్రతిపక్ష నేతలు
- బీఆర్‌ఎస్, బీజేపీ ఎప్పటికీ ఒక్కటి కాదు..

కాంగ్రెస్ పార్టీకి ప్రజాసంక్షేమం పట్టదని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్, బీజేపీ ఎప్పటికీ ఒక్కటి కాదన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటిగా ఉంటూ.. కేంద్రంలో ఒక్కోసారి ఒక్కొక్కరు అధికారంలోకి వస్తూ ప్రజలకు మంచిచేయడం మరిచిపోయారన్నారు. వారసత్వ రాజకీయాలను పుట్టించిందే కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ రాష్ర్టాన్ని బంగారు తెలంగాణగా మారుస్తుంటే.. ఓర్వలేక అవగాహన లేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం కోసం ఏదో చేశామంటూ స్థానిక నాయకులు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను రాహుల్ గాంధీ చదువుతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట రూ.కోట్ల అవినీతికి పాల్పడి కనీసం కరెంట్ కూడా ఇవ్వలేక దివాళా తీశారన్నారు. అనంతరం ఆయా పార్టీల నాయకులు, కుల సంఘాల నేతలు దాదాపు 600 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు.

- మహబూబ్‌నగర్/అర్బన్, అక్టోబర్ 19

మహబూబ్‌నగర్ జిల్లా క్రీడలకు నెలవుగా మారింది. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత మైదానాలకు మహర్దశ చేకూరింది. జిల్లాలో స్టేడియం ఏర్పాటు, అభివృద్ధి పనులకు రూ.51.29 కోట్లు మంజూరయ్యాయి. మూడు నియోజకవర్గాలకుగానూ ఐదు స్టేడియాలు ఏర్పాటు చేస్తుండగా.. ఇప్పటివరకు మూడు చోట్ల పనులు పూర్తయ్యాయి. చిన్నచింతకుంట మండలం అల్లీపూర్ గ్రామంలో రూ.1.29 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మించారు. భూత్పూరు మండలం పోతులమడుగులో రూ.3.40 కోట్లతో నిర్మిస్తున్న మినీ ఇండోర్ స్టేడియం పనులు తుది దశకు చేరుకున్నాయి. ఎంవీఎస్ కళాశాలలో రూ.2.65 కోట్లతో మినీ ఇండోర్ స్టేడియాన్ని అధునాతనంగా నిర్మించగా, ఇటీవల ప్రారంభించారు. జడ్చర్లలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.90లక్షలు, హన్వాడ మండలంలో మినీ స్టేడియం నిర్మాణానికి రూ.3.70కోట్లు మంజూరు కాగా, పనులు ప్రారంభించాల్సి ఉన్నది. కాగా, జిల్లా కేంద్రంలో రూ.11.98 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. రెండతస్తులు, ప్రేక్షకుల కోసం గ్యాలరీ, కుర్చీలు, అధునాతన సదుపాయాలు కల్పించారు. ప్రధాన స్టేడియం ఆధునీకరణలో భాగంగా రూ.2.50 కోట్లతో క్రీడాకోర్టులు నిర్మించారు. రూ.8 కోట్లతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను ఎనిమిది వరుసల్లో నిర్మిస్తున్నారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు సర్కారు దోహదపడుతున్నది. మినీ ఇండోర్ స్టేడియం, క్రీడాకోర్టులు ఏర్పాటు చేస్తుండడంతో క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 19

# క్రీడలకు నెలవు



- పాలమూరు జిల్లాలో మైదానాలకు మహర్దశ
- రూ.11.98 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం..
- రూ.8 కోట్లతో సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు
- మూడు నియోజకవర్గాల్లో ఐదు మైదానాలు
- ఇప్పటివరకు రూ.51.29 కోట్లు మంజూరు
- క్రీడాకారులకు సర్కారు ప్రోత్సాహం

సెంటర్ స్ప్రెడ్‌లో..



మహబూబ్‌నగర్ ఇండోర్ స్టేడియం